హైదరాబాద్ వార్త

సామాజిక సమానత్వంతోనే అన్నివర్గాల అభివృద్ధి : కలెక్టర్ హరి చందన దాసరి

హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: సామాజిక సమానత్వంతోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. ఈమేరకు బుధవారం అంబర్ పేట్ ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం" కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈదినోత్సవం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ సమాజాన్ని గొప్పగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గొప్ప ఆశయంతో ముందుకు వెళ్లాలని, ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బిసి సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆశన్న మాట్లాడుతూ అన్ని వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తదుపరి సమానత్వం, సమన్యాయంపై జిల్లా అధికారులు, విద్యార్థులతో కలసి ప్రతిజ్ఞ

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన, జిల్లా బిసిసంక్షేమ అధికారి ఆశన్న తదితరులు

కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు అలాగే మైనార్టీ శాఖల విద్యార్థులకు వ్యాసరచన పోటీలలో పాల్గొన్న వారికి ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి కోటాజి, దివ్యాంగుల శాఖ ఏడి రాజేందర్, ఆర్‌సిఓలు, సిడిపివోలు, వార్డెన్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాసులిస్తేనే సరి ..లేదంటే కిరికిరి

- జిహెచ్ఎంసిలో పేట్రేగుతున్న అవినీతి
- ఇంజనీరింగ్ వింగ్‌లో కాంట్రాక్టర్లకు తప్పని వేధింపులు
- లంచం ఇవ్వకుంటే బిల్లులు రాకుండా చేస్తామని బెదిరింపులు
- అడిగినంత చెల్లించలేక ఏసిబిని ఆశ్రయిస్తున్న బాధితులు
- తాజాగా ఎసిబికి పట్టుబడ్డ కూకట్‌పల్లి ఎస్ఈ చిన్నారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: నగర ప్రజలకు సేవలందించే జీహెచ్ఎంసీలో పరిపాలన పరంగా ఎన్ని సంస్కరణలు తీ సుకువచ్చినా, అవినీతి, అక్రమాలకు బ్రేక్ పడటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వరకు కమిషనర్లుగా వచ్చిన ఉన్నతాధికారులంతా అవినీతిని కట్టడి చేస్తామని గొప్పగా ప్రకటనలు చేసినా, క్షేత్ర స్థాయిలో అవి ఫలించకపోవటం వల్లే రోజు రోజుకు అవినీతి పెరిగిపోతుందన్న వాదనలున్నాయి. గడిచిన ఏడాది నుంచి అధికారులను లంచం తీసు కుంటుండగా అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నా, అక్రమార్కులు కనీసం భయపడటం లేదు. అవినీతి, అక్రమాలను అడ్డుకునేందుకు కొత్త సంస్కరణలను తీసుకువస్తున్నామని అధికారులు చేస్తున్న ప్రకటనలు క్షేత్ర స్థాయిలో ఏ మాత్రం అమలు కాకపోవటం, లంచం తీసుకుని పట్టుబడిన తర్వాత శిక్షలు కఠినంగా ఉండకపోవటం, చట్టంలోని లొసుగులతో అవినీతి యథావిధి గా కొనసాగుతున్నట్లు చర్చ జరుగుతోంది. తాజాగా కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన భారీఅవినీతి ఉదంతం కలకలం రేపుతోంది. రూ.15 లక్షలు లంచం తీసుకుంటూ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) చిన్నారెడ్డి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. నగరంలోని చెరువుల్లో గుర్రపుడెక్క తొలగించే పనుల కోసం జీహెచ్ఎంసీ ఆన్లైన్ బిడ్డింగ్ నిర్వహించింది. ఈ బిడ్డింగ్లో ఒక కాంట్రాక్టర్ సుమారు రూ. 1.40 కోట్ల విలువైన పనులను దక్కించుకుని, విజయవంతంగా పూర్తి చేశారు. అయితే.. ఆపనులకు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ఎస్ఈగా పనిచేస్తున్న చిన్నారెడ్డి అడ్డంకులు సృష్టించారు. సదరు బిల్లులు పాస్ చేయాలంటే రూ. 40 లక్షలు లంచం ఇవ్వాలని కాంట్రాక్టర్ డిమాండ్ చేశారు. చిన్నారెడ్డి డిమాండ్‌తో విసిగిపోయిన కాంట్రాక్టర్.. చివరకు రూ.30 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించారు. ఈమొత్తాన్ని రెండు విడతల్లో ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో భాగంగా మొదటి విడతగా రూ. 15 లక్షలను బుధవారం అందజేయాల్సి ఉంది. అయితే బాధితుడు ముందుగానే ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో పక్కా వ్యూహంతో నిఘా పెట్టారు. కూకట్‌పల్లి కార్యాలయంలో చిన్నారెడ్డి సూచన మేరకు.. ఆయన వద్ద పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ ఆ లంచం సొమ్మును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి ఇద్దరినీ పట్టుకున్నారు. నిందితుల చేతుల నుండి కెమికల్ టెస్ట్ ద్వారా లంచం తీసుకున్నట్లు నిర్ధారించుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు.



ఇటీవల ఎసిబికి పట్టుబడ్డ జిహెచ్ఎంసి అధికారులు...

-కొద్దిరోజుల క్రితం జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్‌చర్లపల్లి డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏ ఈ ఈ) లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి చిక్కింది. చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని నగరానికి చెందిన కాంట్రాక్టర్ ఏ ఈఈ స్వరూపను కోరారు. బిల్లులు చెల్లించేందుకు రూ.1.20 లక్షలు లంచం ఇవ్వాలని కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకొచ్చారు. దీంతో చేసేది లేక బాధితుడు ఏసీబీ అధికారుల ను ఆశ్రయించారు. రంగారెడ్డి జిల్లా ఏసీబీ యూ నిట్ ఆధ్వర్యంలో ప్రణాళిక ప్రకారం బాధితుడి నుంచి ఏఈ స్వరూప లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని నగదును స్వాధీనం చేసుకున్నారు. కాగా సదరు ఏఈఈపై గతంలో కూడా కాంట్రాక్టర్లను లంచాల పేరుతో ఇబ్బందులకు గురిచేసినట్లు ఆమెపై ఆరోపణలున్నాయి.

-సికింద్రాబాద్ ప్రాంతీయ కార్యాలయంలో సహాయక టౌన్ ప్లానర్ బి. విఠల్ రావును సైతం ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఫిర్యాదుదారునికి చెందిన రెండు భవంతులకు సంబంధించిన ఆక్యుపెన్సీ ధ్రువీకరణ పత్రాలను అందించడానికి అధికారికంగా సహాయం చేసేందుకు ఎనిమిది లక్షల రూపాయల లంచం డిమాండ్ చేసి, అందులో అప్పటికే నాలుగు లక్షల రూపాయలు తీసుకున్నాడు. మిగిలిన నాలుగు లక్షల రూపాయల కోసం డిమాండ్ చేయడంతో సదరు భవన యజమాని ఏసీబీకి ఫిర్యాదుదారు చేశారు. దీంతో మిగిలిన డబ్బు ఇస్తుండగా ఆఅధికారిని ఏసీబీ అరెస్ట్ చేసింది.

-అలాగే శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీడైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ ఏసీ బీ వలకు చిక్కారు. రూ.70 వేలు లంచం తీసు కుంటూ పట్టుబడ్డారు. శ్రీనివాస్.. చార్మినార్ జోన్ ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో చాంద్రాయణగుట్ట సర్కిల్లో అర్బన్ బయో డైవర్సిటీ వింగ్‌లో రూ. 45 లక్షల మొక్కల కాంట్రాక్టుకు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ దగ్గర నుంచి శ్రీనివాస్ రూ.2,20,000 లంచం డి మాండ్ చేశారు. ఇందులో భాగంగా రూ. 70, 000 లంచం తీసుకుంటుండగా ఆయన్ని ఏ సీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గాపట్టుకున్నారు.

-అలాగే జీహెచ్ఎంసీ డిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డీఈఈ) దశరథ్ ఏసీబీ అధికారులకు చిక్కాడు. క్వాలిటీ క్లియరెన్స్ రిపోర్టు ఇచ్చేందుకు రూ. 20 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. జీహెచ్ఎంసీ డివిజన్2లో ఓ కాంట్రాక్టర్ రోడ్డు నిర్మించాడు. బిల్లుల చెల్లింపు కోసం బంజారాహిల్స్ డివిజన్ క్వాలిటీ కంట్రోల్ డీఈ ఈ దశరథ్ వద్దకు ఫైల్ వెళ్లింది.

ఇందుకోసం దశరథ్.. ఆకాంట్రాక్టర్ ను రూ.30 వేల లంచం అడిగాడు. మొదటి విడతగా కాంట్రాక్టర్ వద్ద రూ.10 వేలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. క్వాలిటీ రిపోర్ట్ ఇచ్చే సమయంలో మిగతా డబ్బు ఇవ్వాలని సూచించాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచన మేరకు రూ.20 వేలు అందించగా, ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

-కాముని చెరువుతో పాటు తుర్కచెరువు అభివృద్ధికి ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భరత్‌నగర్ ఖైతలాపూర్ హైటెక్ సిటీ రోడ్డుకు ఎడమవైపు ఉన్న కాముని చెరువు మురుగు నీటితో దుర్గంధభరితంగా మారడంతో గుర్రపు డెక్క వ్యాపించి దోమల బెడదతో రోగాలభారిన పడుతున్నామని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించి చెరు వును అభివృద్ధి చేయాలని కోరారు. చెరువు ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లను పరిశీలించి.. వెంటనే ఈ చెరువు అభివృద్ధి పనులు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే జలమండలికి స్థానికంగా ఉన్న ముస్లింలకు మధ్య ఉన్న గ్రేవ్‌యార్డు స్థలవివాదాన్ని కూడా కమిషనర్ పరిశీలించారు. ఇక్కడ అందు బాటులో ఉన్న ప్రభుత్వ భూమి వివరాలు తెలుసుకుంటామని.. తర్వాత గ్రేవ్‌యార్డు సమస్య పరిష్కరిస్తామని వారికి తెలిపారు. ప్రభుత్వ భూమి ఎంత అందుబాటులో ఉందో తెలుసుకుని ఆ మేరకు ఫెన్సింగ్ వేయాలని హైడ్రా అధికారులను కమిషనర్ ఆదేశించారు. తర్వాత కూకట్‌పల్లి, శంషిగూడ లోని శిల్పా బృందావన్ కాలనీ హెచ్ ఎండీఏ లే ఔట్‌ను మార్చేసి.. పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని లే ఔట్ వేస్తున్నారనే ఫిర్యాదును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇక్కడ ప్రభుత్వ భూమి వివరాలు తెలుసుకుని ఆ మేరకు ఫెన్సింగ్ వేయాలని సూచించారు.

స్థానికులు, అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

తుర్క చెరువునూ అభివృద్ధి చేస్తాం..

నిజాంపేటలోని బండారీ లేఔట్‌కు ఆనుకుని ఉన్న తుర్క చెరువును కూడా హైడ్రా అభివృద్ధి చేస్తోందని కమిషనర్ రంగనాథ్ అక్కడి స్థానికులకు వివరించారు. చెరువులోకి మురికి నీరు చేరి పరిసరాలన్నీ దుర్గంధభరితంగా.. దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. 43.50 ఎకరాల చెరువు ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ముందుగా మురుగునీరును బయటకు పంపి.. పూడిక ను తొలగించిన తర్వాత చెరువు సుందరీకరణ పనులు చేపడతామన్నారు. మురుగు నీరు కలవకుండా ఎస్‌టీపీలను ఏర్పాటు చేసి.. చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, ప్లేఏరియాలు, పార్కులు అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే కూకట్‌పల్లి నుంచి జీడిమెట్ల వెళ్లే ఉషాముల్లపూడి రోడ్డులో ఉన్న ఎల్లమ్మ కుంట అభివృద్ధికి కూడా సహకరిస్తామని తెలిపారు. చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని సీఎస్ఆర్ నిధులతో పనులు చేపట్టిన కనస్ట్రక్షన్స్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఈ చెరువు ఎఫ్టీఎల్ హద్దులను నిర్ధారిస్తామని.. వెంటనే ఈ పనులు చేపట్టాలన్నారు. ప్రగతినగర్ చెరువు చెంత చేపలు, మాంసం దుకాణాల తరలింపును హైడ్రా కమిషనర్ పరిశీలించారు. త్వరలోనే ఈ చెరువు అభివృద్ధి పనులు కూడా ప్రారంభిస్తామని ఈ సందర్భంగా స్థానికులకు చెప్పారు.

పెద్దమ్మతల్లి దేవాలయంలో సినీనటుల సందడి

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి దేవాలయంలో బుధవారం సినీ తారలు సందడి చేశారు. సినీ నటి చార్మీకౌర్, సినీ దర్శకుడు పూరి జగన్నాథ్‌లు పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఒక విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వారితో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

సినీనటి చార్మీకౌర్, దర్శకుడు పూరి జగన్నాథ్

బంగారం కోసమే వృద్ధురాలి హత్య

-ఘాతుకానికి పాల్పడింది ఇంట్లో పనిమనిషినే..

-నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

వివరాలు వెల్లడిస్తున్న ఎసిపి శంకర్‌రెడ్డి

దుండిగల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: చర్చిగాగిల్లాపూర్‌లో జరిగిన వృద్ధురాలి హత్య కేసును పోలీసులు చేధించారు. ఘాతుకానికి పాల్పడిన నిందితురాలని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. బుధవారం దుండిగల్ పిఎస్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎసిపి శంకర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. మెదక్ జిల్లా ప్రాంతానికి చెందిన కవిత(36) జీవనోపాధి కోసం నగరానికి వచ్చి ఇండ్లలో పనిమనిషిగా చేస్తూ ఉపాధి పొందుతుంది. కొద్ది రోజుల క్రితం చర్చిగాగిల్లాపూర్ నివాసం ఉంటున్న వృద్ధురాలు చిన్నబత్తిని సుశీలమ్మ(85) ఇంట్లో పనికి చేరింది. వృద్ధురాలు ఇంట్లో ఉంటుండగా తన మనువడు రోజు ఉదయం పనికి వెళ్ళి సాయంత్రం వస్తుంటాడు. ఇది గమనించిన కవిత కన్ను వృద్ధురాలి నగలపై పడింది. ఈనెల 2న మధ్యాహ్నం సమయంలో కల్లు సేవించిన కవిత అనంతరం వృద్ధురాలికి సైతం కల్లు తాగించడంతో స్పృహకోల్పోయింది. ఆమె చెవి కమ్మలు, ఉంగరాలు దొంగలించే సమయంలో స్పృహలోకి రావడంతో బండరాయితో తలపై మోదీ హత్యకు పాల్పడింది. దొంగిలించిన బంగారాన్ని స్థానికంగా ఉన్న మార్వాడీ దుకాణంలో విక్రయించినట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న సిసి ఫుటేజీలు, మర్వాడీ దుకాణం వద్ద సిసి ఫుటేజీలలో లభించిన ఆధారాలతో నిందితురాలని అరెస్ట్ చేసి విచారించగా బంగారం కోసమే వృద్ధురాలు సుశీలమ్మను హత్య చేసినట్లు అంగీకరించదన్నారు. కేసు నమోదు చేసి నిందితురాలని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. హత్య కేసును చాలేజింగ్‌గా తీసుకొని దుండిగల్ పోలీసులు, సిసిఎస్ పోలీసులు, ఎస్‌వోటి పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితంగా చేధించడం పట్ల వారిని అభినందించారు. తమతమ కాలనీలలో, ఇంటి పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేర పరిశోధనకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో దుండిగల్ సిఐ సతీష్, డిఐ బాల్‌రెడ్డి, సిసిఎస్ సిఐ దాలినాయుడు, ఎస్‌వోటి సిఐ శ్యాంసుందర్‌రెడ్డి, ఎస్సైలు రాజేష్, శ్రీనివాస్, రామ్మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదంతస్తుల అక్రమ భవనాన్ని సీజ్ చేసిన హైడ్రా అధికారులు

- నకిలీ ఎల్ఆర్ఎస్‌తో నిర్మాణం చేపట్టిన బిల్డర్
- కాలనీ అసోసియేషన్ కోర్టులో కేసు వేయడంతో వెలుగు చూసిన అక్రమాలు

నార్సింగి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : నకిలీ ఎల్ఆర్ఎస్‌తో, ప్రజోపయోగకరమైన సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని కబ్జాచేసి నిర్మించిన ఐదంతస్థుల భవనంను బుధవారం హైడ్రా అధికారులు సీజ్ చేశారు. నార్సింగి సర్కిల్ పరిధిలోని నెక్‌నాంపూర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో సెప్టిక్ ట్యాంక్, కమ్యూనిటీహాల్, పార్కులకు స్థలాలను వదిలిపెట్టారు. ఇక్కడ భూముల విలువ అమాంతం పెరుగడంతో కబ్జాదారుల కన్ను వీటిపై పడింది. ఎలాగైనా కొట్టేయాలని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించారు. 1996. టెంటేవ్ లేఔట్‌ను ఆమోదించబడిన లేఔట్‌గా చూపిస్తూ, నకిలీ ఎల్ఆర్ఎస్ పత్రాలు సృష్టించారు. కమ్యూనిటీహాల్, సెప్టిక్ ట్యాంక్ స్థలాలను ఆక్రమించి భారీ అపార్టుమెంట్లు నిర్మించారు. సెప్టిక్ ట్యాంక్ స్థలంలో ఇంటి నెంబర్, అసెస్‌మెంట్‌లను చూపించి హెచ్ఎండీఏ అనుమతులు పొందినట్ల అధికారులు గుర్తించారు. వీరు సమర్పించిన ఎల్ఆర్ఎస్ పత్రం నకిలీదని హెచ్ఎండీఏ నిర్ధారించినట్లు హైడ్రా అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ సభ్యులు ఈ కబ్జాల విషయంపై కోర్టులో రిట్ పిటీషన్ వేశారు. ఈ పిటీషన్ ఆధారంగానే అక్రమాల డొంకంతా కదులుతున్నట్లు సమాచారం. స్థానికంగా పని చేసిన మణికొండ మున్సిపల్ అధికారులకు అంతా తెలిసినా, తమకేమీ తెలియనట్లు గుడ్డిగా అక్రమ భవనాలను నిర్మించే బిల్డర్లకు సహకరించారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అధికారులు తమ చేయి తడిపితే ఏ పని అయినా చేస్తారంటూ మణికొండలోని ప్రజలు మండిపడుతున్నారు. బుధవారం హైడ్రా అధికారులు ఐదంతస్థుల భవ నంను సీజ్ చేసినట్లు తెలిపే బోర్డును ఆ భవనం వద్ద పాతారు. ప్రభుత్వ స్థలాలు, ప్రజోపయోగం కోసం వదిలిన స్థలాలు, చెరువు లు, నాలాలు, కుంటలను కబ్జా చేస్తే హైడ్రా ఉక్కుపాదం మోపుతుం దని, తిరిగి కబ్జాదారుల నుంచి లాక్కుంటుందని హైడ్రా అది. కారు లు స్పష్టం చేశారు. హైడ్రా చర్యను మణికొండ ప్రాంత ప్రజ లు అభినం దిస్తున్నారు. ఇలాంటి నిజాయితీ గల సంస్థలు మరిన్ని రావాల్సిన అ వసరం ఉందని, అక్రమాలకు పాల్పడే వారిని కఠినం గా శిక్షించాల్సి న అవసరం ఉందని పుర ప్రముఖులు, ప్రజలు అభిప్రా యపడుతున్నారు.

నెక్‌నాంపూర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో సెప్టిక్‌ట్యాంక్ స్థలంలో నిర్మించిన ఐదంతస్థుల భవనంను సీజ్ చేసిన హైడ్రా అధికారులు

నిమ్స్‌లో కేన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిమ్స్ ఆసుపత్రిలో బుధవారం వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఆసుపత్రి మెడికల్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన ర్యాలీని, ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. బంజారాహిల్స్ ప్రాంగణం నుండి పంజాగుట్ట గేటు వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని నిమ్స్ డైరక్టర్ డాక్టర్ నగరి బీరప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాధిపతులు, వైద్యులు, సిబ్బంది , విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. లెర్నింగ్ సెంటర్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ బీరప్ప నగరి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిమ్స్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక క్యాన్సర్ నిర్ధారణ, టార్గెటెడ్ థెరపీ, చికిత్సా సదుపాయాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సదాశివుడు గుండేటి ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్‌ను నయం చేసే అంశాలపై, డాక్టర్ సత్యనారాయణ క్యాన్సర్ సేవల్లో సౌకర్యాల మెరుగుదలపై, డాక్టర్ శాంత్‌వీర్ ఉప్పిన్ ఉచిత ఆంకో-పాథాలజీ పరీక్షలపై వివరించారు. వీరితోపాటు డాక్టర్ రంగనాథ్ రోబోటిక్ సర్జరీ సదుపాయలపై వివరించగా, డాక్టర్ మల్లిక్ ఇరుకుల్ల ఆధునిక రేడియేషన్ యంత్రం త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు వివరించారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా దాదాపు 250 మందికిపైగా నమోదు చేసుకోగా అందులో 130 మందికి పాప్‌స్మియర్ పరీక్షలను డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే మరో 100 మందికి మమ్మోగ్రఫీ పరీక్షలను రేడియాలజీ విభాగం ద్వారా నిర్వహించారు. కార్యక్రమంలో పీబీసీఆర్ విభాగాధిపతి డాక్టర్ శ్రీహరి ఉప్పులపాటి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నగరి బీరప్ప ఇతర వైద్యులు, ఉద్యోగులు, విద్యార్థులు, సిబ్బంది.

మాజీ ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి అంత్యక్రియలు పూర్తి

చార్మినార్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : మాజీ శాసన సభ్యులు, ఏఐఎంఐఎం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి అంత్యక్రియలు బుధవారం జరిగాయి. పాతబస్తీ కిషన్‌బాగ్‌లోని మాజీ ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్‌పాషాఖాద్రి నివాసంలో ఉంచిన ఆయన పార్థివ దేహానికి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజా రుద్దీన్, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హసన్ అఫెంధీ, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, చిన్న శ్రీ శైలం యాదవ్, ఎంఆర్ఈఐ వైస్ చైర్మన్ మహ్మద్ షహీం ఉద్దీన్, మాజీ శాసన సభ్యులు మోజం ఖాన్, కార్పొరేటర్ మహ్మద్ ముజాఫర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,అక్బర్ ట్రావెల్స్ యజమాని సయ్యద్ ముజాహిద్ హుస్సేనీతో పాటుఎంఐఎం పార్టీకి చెందిన కార్పొరేటర్లు నివాళులు అర్పించారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో చందూలాల్ బారాదరి చౌరస్తాలో ఉన్న వజీర్ అలీ మసీదులో జనాజా న మాజ్ నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం నూర్‌ఖాన్ బజార్‌లో ఉన్న పూర్వీకులు సమాధులు వద్ద ఖననం చేశారు. జనాజా నమాజ్‌లో ఎంపి అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం ఎమ్మెల్యేలు మీర్ జుల్ఫికర్ అలీ, మేరాజ్ హుస్సేన్, మమ్మద్ ముబీన్, కౌసర్ మొహి యుద్దీన్, ఎమ్మెల్సీలు కార్పొరేటర్లు, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

చాదర్‌ఘాట్ ఉస్మాన్‌పురాలో అగ్నిప్రమాదం

సకాలంలో మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది

మలక్ పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: నివాస గృహ సముదాయంలో నిలువ ఉంచిన పాత చెక్క సామాగ్రి (వుడ్ స్క్రాప్) లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంబంధించిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి కథనం ప్రకారం.. చాదర్ ఘాట్ ఉస్మాన్ పురాలోని ఓ నివాస గృహ ప్రాంగణంలో నిలువ ఉంచిన పాత చెక్క సామాగ్రి (వుడ్ స్క్రాప్) లో ఒక్కసారిగా మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. వెంటనే స్థానికులు చాదర్ ఘాట్ పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే మలక్ పేట, గౌలిగూడ అగ్నిమాపక కేంద్రాల నుంచి అగ్ని మాపక సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకుని సకాలంలో మంటలను ఆర్పి వేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. చాదర్ ఘాట్ బ్రహ్మ మురారి, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ షణ్ముఖరావు, మలక్ పేట ఫైర్ ఆఫీసర్ మహమ్మద్ షౌకత్ లు సిబ్బందితో కలిసి పరిస్థితిని సమీక్షించారు. అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం, గాయాలు జరగలేదని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి వివరించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాల గురించి విచారణ చేస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. ఈ మేరకు చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మంటలను అర్పివేస్తున్న అగ్నిమాపక సిబ్బంది దృశ్యం

విధినిర్వహణలో షార్ట్‌సర్క్యూట్‌తో లైన్‌మెన్ మృతి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : విధి నిర్వాహణలో విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తున్న సమ యంలో ప్రక్క నున్న మరో విద్యుత్ లైన్ వైర్లు తగిలి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావటంతో ప్రమాద స్థలంలోనే ఓ విద్యుత

రాంగ్ రూట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్

12 వాహనాలు సీజ్ చేసిన మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు

డ్రైవ్‌లో పాల్గొన్న ట్రాఫిక్ పోలీసులు

కొంపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. సీపీ ఆదేశాల మేరకు మంగళవారం మియాపూర్ పరిధిలోని కౌసల్య కాలనీ యూటర్న్ వద్ద ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, ఎస్ఐపీ విఠల్ రెడ్డితో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి చేపట్టారు. డ్రైవ్ సమయంలో రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనాలపై నిఘా పెంచి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 11 ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్ కలిపి మొత్తం 12 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగే ప్రమాదం ఉందని,అలాగే సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగిస్తూ చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: బాగ్ అంబర్‌పేట్‌లోని పాముల దర్గిని ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డితో కలసి ప్రారంభించారు. సుమారు 16 లక్షల వ్యయంతో చేపడుతున్న రోడ్డు అభివృద్ధి పనులకు వారు బుధవారం ఉదయం లాంఛనంగా శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో అధికారులు డీసీఎం విష్ణువర్ధన్, డిఈ ప్రవీణ్, ఏఈ రామిరెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, డివిజన్ అధ్యక్షులు సి.చంద్రమోహన్,పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు పాటుపడేవారికి తప్పకుండా గుర్తింపు

అవార్డు అందుకున్న గోగికర్ నరేష్

బేగంబజార్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ జియాగూడ ప్రాంతానికి చెందిన గోగికర్ నరేష్ సమాజ్ అభివృద్ధి పట్ల,ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో చురుకైన పాత్రపోషించడం పట్ల మూలంగానే అవార్డు ఎంపికయ్యారు.బిహార్ రాష్ట్రంలో జరిగిన విక్షిత్ భారత్‌నేషనల్ యూత్ సమ్మిట్ జరిగిన కార్యక్రమంలో జియాగూడకు చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధిగా వ్యహరిస్తున్న గోగికర్ నరేష్‌ను విక్షత్ భారత్ నేషనల్ యూత్ సమ్మిట్ అవార్డునుఅందుకున్నారు.ఈసందర్భంగా తెలంణగా మహాత్మాజ్యోతిరావుపూలే యువమంచ్ అధ్యక్షులుకె.ఎం.గురుచరణ్, కార్యదర్శి ఎం.ప్రభాకర్,యువ నాయకులు పి.మహేందర్‌లు గోగికర్ నరేష్‌కుఅవార్డు రావడం పట్ల అభినందించారు.సమాజం పట్ల నిబద్ధత,సామాజిక అవగాహన ఉన్నవ్యక్తి,సామాజిక భాద్యత, యువత భాగ్యస్వామ్యం కొరకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు.విద్య,అవగాహన,సామూహిక చర్యపై బలమైన నమ్మకంతో,స్థానిక స్థాయిలో సానుకూల మార్పు ప్రోత్సహించే కార్యక్రమాలకు ఆయన ముందు వరుసలో ఉంటారని వారు గుర్తు చేశారు.

హైదరాబాద్‌లో "గ్లోబల్ సోలార్ ఎక్స్‌పో"

ఈనెల 6,7 తేదీల్లో హైటెక్స్‌లో నిర్వాహణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆనంద్‌గుప్త తదితరులు

హైదరాబాద్,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త: గ్లోబల్ సోలర్ ఎక్స్‌పోకు హైదరాబాద్ వేదికైంది. ఫిబ్రవరి 6,7 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ మెగా ఈవెంట్‌కు 10,000 మందికి పైగా సందర్శకులు హాజరుకానున్నట్లు నిర్వహాకులు తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోగ్లోవర్ సోలార్ ఎక్స్‌పో ఫౌండర్ ఆనంద్ గుప్త మాట్లాడుతూ ఇది దక్షిణ భారతదేశంలో సోలార్ రంగానికి సంబంధించిన అతిపెద్ద సమావేశంగా నిలవనుందన్నారు. ఇది ఒక ప్రదర్శన మాత్రమే కాదని సోలార్ రంగంలో పాలసీ, వ్యాపారం, సాంకేతికతల సమ్మేళనగా భావిస్తున్నామన్నారు. ఈవెంట్ దక్షిణ భారతదేశంలో పునరుత్పాదక శక్తి రంగాన్ని కొత్త దశకు తీసుకెళ్తుందని అని అన్నారు. ఇందులో సోలార్ ప్రదర్శన, సూర్యాకాన్ కాన్ఫరెన్స్, తెలంగాణ సోలార్ అవార్డులు, బయ్యర్-సెల్లర్ మీట్ వంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. పాలసీ, వ్యాపారం, సాంకేతికత ఒకే వేదికపై కలిసే అరుదైన అవకాశంగా ఇది నిలవనుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమానికి ఎనర్జీశాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్, టిజిఈఆర్‌సి కమిషనర్ సెక్రటరీ, టిజిఎస్ పిడి సిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ శివాజీ, ఆపరేషన్స్ డైరెక్టర్ డా. ఎన్. నరసింహులు హాజరుకానున్నట్లు తెలిపారు.

జాతీయ నూతన అధ్యక్షులు నితిన్ నభీన్ సిన్హాకు స్వాగతం పలికేందుకు తరలివెళ్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ బృందం

ఒ.యూ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో ఐదు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

తార్నాక, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : పోటీ రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో టెక్స్టైల్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ క్రమంలో టెక్స్టైల్ రంగానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంతో అవసరమని ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎన్వీ చౌదరి అన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంఎస్ఎంఈ, ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఎడీ-ఈఎస్‌డీపీ వర్క్‌షాప్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. కళాశాల ఈ-క్లాస్‌రూమ్‌లో"ఆగ్మెంటెడ్ రియాలిటీ అండ్ వర్చువల్ రియాలిటీ ఫర్ టెక్స్టైల్ డిజైన్" అంశంపై జరుగుతున్న ఈ వర్క్‌షాప్‌లో ఎన్వీ చౌదరి మాట్లాడుతూ, ఆగ్మెంటెడ్ మరియు వర్చువల్ రియాలిటీ టెక్నాలజీలు టెక్స్టైల్ రంగంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వీటి ద్వారా వస్త్ర డిజైన్లను ముందుగానే ఊహించి, విశ్లేషణ చేసి, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేయడం సాధ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా గోదావరి స్పిన్నింగ్ మిల్స్ మాజీ ఉపాధ్యక్షుడు మనోహర్ కోడెల మాట్లాడుతూ, ఎంఎస్ఎంఈ సంస్థలు ఇలాంటి లేటెస్ట్ టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వడం ద్వారా నిష్ణాతులను తయారు చేయడం అభినందనీయమన్నారు. ఈ నూతన సాంకేతికతపై తెలుగు రాష్ట్రాల్లో నైపుణ్యం కలిగిన నిపుణులు కొరవడుతున్నారని, అలాంటి లోటును భర్తీ చేసే దిశగా ఈ వర్క్‌షాప్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ప్రోగ్రాం డైరెక్టర్ ఈ. స్వప్న, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీను నాయక్, టెక్స్టైల్ విభాగాధిపతి సీనియర్ ప్రొఫెసర్ జె. హాయవదన, డైరెక్టర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డాక్టర్ అయోధ్య కవిత, కో-ఆర్డినేటర్లు డాక్టర్ ధీరజ్ కుమార్, డాక్టర్ కె. శ్రీనివాసులు, డాక్టర్ అర్జున్, కే. శ్రీను, మనోజ్, ఇతర ప్రొఫెసర్లు, టెక్స్టైల్ విభాగానికి చెందిన ఎంట్రప్రెన్యూర్లు, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు మరణశాసనంగా నాలుగు లేబర్ కోడ్స్ : సిఐటియు

నిజాంపేట్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు మరణశాసనమని, వాటిని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఈ నెల 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ, ప్రచార కార్యక్రమాలు, నిరసన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోకోకోలా చౌరస్తా, అరబిందో ఫార్మా లైన్, బాచుపల్లి, బొల్లారం చౌరస్తా తదితర పారిశ్రామిక ప్రాంత కూడళ్లలో సమ్మె ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ అమలుతో సంఘటిత, అసంఘటిత కార్మికులు మాత్రమే కాకుండా వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేలా కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుని, పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తోందని విమర్శించారు. కార్మికుల శ్రమను, దేశ సంపదను కార్పొరేట్లు దోచుకునేందుకు వీలుగా ఈ లేబర్ కోడ్స్ రూపొందించారని అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ నాయకులు రాంబాబు, ఏఐసిటియు నాయకులు దానయ్య, సిఐటియు నాయకులు గోవర్ధన్ రెడ్డి, జోయల్ రాజు పాల్గొన్నారు.

ఆజన్మాంతం భరత మాత సేవలో తరించిన మహనీయుడు పింగళి వెంకయ్య

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నాళేశ్వరం శంకరం

చిక్కడపల్లి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): ఆజన్మాంతం భరత మాత సేవలో తరించిన మహనీయుడు పింగళి వెంకయ్య అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నాళేశ్వరం శంకరం అన్నారు. బుధవారం ఎందరో మహానుభావులు మధుర స్మృతులు కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమర యోధుడు, భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య యాదిలో సభ బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ నిర్వహిణలో అధ్యక్షుడు కళా వి.ఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన గానసభలోని కళాలలిత కళావేదికలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ జాతీయ పతాకం వినువీధిలో ఎగురుతున్నంత కాలం పింగళి వెంకయ్య మనకు గుర్తుంటారని , ప్రతి భారతీయుడు ఎప్పటికీ గర్వించే త్రివర్ణ పతాకాన్ని అందించిన ఆ మహనీయుని స్మరించుకోవాలి అని అన్నారు.కోట్లాది మంది భారతీయులను ఏకం చేసే త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన వెంకయ్య కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక గొప్ప శక్తి అని పేర్కొన్నారు. అంతటి మహోన్నతమైన పని చేసినా, ఆయన జీవితాంతం నిరాడంబరంగా, సామాన్య వ్యక్తిగా గడపడం ఆయనలోని నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఆయన కేవలం జెండా రూపకర్త మాత్రమే కాదని, భూగర్భ శాస్త్రం, వ్యవసాయం అపారమైన జ్ఞానం కలిగిన మేధావి అని నేటి తరానికి వివరించారు. పింగళి వెంకయ్య ఆశయాలను స్మరించుకుంటూ, జాతీయ పతాకం పట్ల గౌరవం కలిగి ఉండటమే కాకుండా, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువకళావాహిని సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ, ప్రముఖ గాయకుడు రామోజీ, గానసభ జీవిత కాల సభ్యుడు శంకర ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు : కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

లింగంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల రికార్డుఅసిస్టెంట్ అరుణబాయిని సత్కరిస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసే రికార్డు అసిస్టెంట్ కురపతి అరుణబాయి ఉద్యోగ విరమణ అభినందన సత్కార సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అరుణబాయిని సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. ఎందరో మేధావులకు చదువునేర్పించిన శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేటి విద్యార్థులకు బంగారు భవిత చూపిస్తుందన్నారు. రికార్డు అసిస్టెంట్‌గా పాఠశాలకు సేవలు అందించిన అరుణబాయి విద్యార్థులందరి మదిలో చెరుగని ముద్రవేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజ హితానికి తన అనుభవాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ ఛైర్మన్ నబీబు న్నీస, పీఆర్‌టీయు టీఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్. మహేందర్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, సురభికాలనీ ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణరెడ్డి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ ఉదయకుమారి, కరుణ, దుర్గాభవాని,సూర్యప్రభ, వీరేశం,సురభికాలనీ ఎంపీపీఎస్ మాజీ ఎస్ఎంసి బస్వరాజ్,కొయ్యాడ లక్ష్మణ్‌యాదవ్,అర్జునయ్య,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాకు యత్నం..రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు

అత్తాపూర్ ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :

గండిపేట మండలం హైదర్ షాకోట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 18/4లో మొత్తం 39 ఎకరాలు 24 గుంటల భూమి ఉన్నట్లు యజమాని బెల్లి రవికుమార్ యాదవ్ తెలిపారు. ఇందులో 31 ఎకరాలు 18 గుంటల భూమిని దేశ సేవ నిమిత్తం గతంలో మిలటరీ అధికారుల అవసరాల కోసం అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ....1976 సంవత్సరంలో 21 ఎకరాలు 39 గుంటల భూమికి నష్టం పరిహారం కూడా చెల్లించారని, అప్పట్లో ఆదాయపు పన్ను సైతం చెల్లించినట్లు తెలిపారు.మిగులు భూమి ఇప్పటికీ మిలటరీ అధికారుల అధీనంలోనే ఉండగా, దానిపై కూడా తాము చట్టపరంగా పోరాటం చేస్తున్నామని చెప్పారు.అదే సర్వే నంబర్‌కు సంబంధించిన ఒక వైపున 1 ఎకరం 36 గుంటల భూమి తమదేనని, దానిని చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి ఉన్నట్లు తెలిపారు. అయితే ఈ భూమి మాదని సర్వే నంబర్ 15తో తప్పుడు దస్త్రాలను సృష్టించి ,జంగారెడ్డి పావని రెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యంగా జెసిబిలతో ప్రహరీ గోడను కూలగొట్టి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు.ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ వద్ద కోర్టు ఆర్డర్ మిలటరీ అధికారుల నుండి ఎన్వోసీ రెవెన్యూ అధికారుల నుండి ఎన్ఓసి తమ భూమిగా పేర్కొంటూ అన్ని పత్రాలు ఉన్నాయన్నారు. తప్పుడు పత్రాలతో భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిచిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు బెల్లి రవికుమార్ యాదవ్ వెల్లడించారు.

కేంద్ర బడ్జెట్‌లో దళిత ఆదివాసీలకు నిధుల కేటాయింపులో వివక్ష

-సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ సమావేశం

సమావేశంలో పాల్గొన్న దళిత బహుజన శ్రామిక యూనియన్ నేతలు

చిక్కడపల్లి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) : కేంద్ర బడ్జెట్ లో దళిత ఆదివాసీలకు నిధుల కేటాయింపులో వివక్షత చూపించారని సమావేశం విమర్శించింది. బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కేంద్ర బడ్జెట్ 202627 లో దళిత ఆదివాసీ బడ్జెట్ అనాలిసిస్ అంశం పత్రిక ప్రతినిదుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. నర్సింహ, కె. అమృత ప్రధాన కార్యదర్శి , డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, పులి కల్పన, డిబిఎస్ యు నాయకులు ఎస్. శివలింగం, సి. ఆనందం, బి. నర్సింహ, జె. రమేష్, డి. శ్రీనివాస్, సాయిలు, కె.స్వరూప, కెవిపిఎస్ నాయకులు సుబ్బారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొని ప్రసంగించారు .ఆదివాసీల్లో అత్యంత వెనుకబడిన పివిటిజి గ్రూప్ అభివృద్ధికి నిధులు కేటాయించలేదు. ఆదివాసీల్లో నెమడిక్ ట్రైబ్ గ్రూపులకు స్వల్పంగా 30 కోట్లు కేటాయించారు, గతంలో ఎస్సీ , ఎస్టీ బాలికలకు అందుబాటులో ఉన్న ప్రధాన మంత్రి బాలికల వసతి గృహాల పథకము పూర్తిగా తొలగించారని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఇది అత్యంత ఆందోళన కలిగించే నిర్ణయం అని, ఎందుకంటే యువ బాలికలు విద్యాభ్యాసం చేయడానికి సురక్షితమైన, రక్షణ కలిగిన వాతావరణం అత్యంత అవసరం అని పేర్కొంది. నీతి అయోగ్ ఆదేశాల ప్రకారము జనాభా నిష్పత్తి ప్రకారము నిధులు కేటాయించకపోవడమే కాకుండా, తప్పనిసరిగా నిధులు కేటాయించాల్సిన 45 ప్రభుత్వశాఖలకు గాను 8 శాఖలు పూర్తిగా నిధుల కేటాయించకపోవడం శోచనీయం అని సమావేశం అభిప్రాయపడింది. ఈ చర్యల వల్ల దళిత ఆదివాసీల అభివృద్ధి ప్రశ్నార్థకమే కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వము జనాభా నిష్పత్తి ప్రకారం నిధుల కేటాయించాలని బడ్జెట్ సవరణలు తీసుకువచ్చి దళిత ఆదివాసీల ఆర్థిక అభివృద్ధి కోసం తగినంత నిధులు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది.

ఆసియా క్రీడల దిశగా తెలంగాణ సెయిలర్లు ఈశ్వ, లహరి

లహరి-ఈశ్వ

హైదరాబాద్, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:

సరైన ప్రోత్సాహం,పట్టుదల ఉంటే ఏ స్థాయికైనా ఎదగవచ్చని నిరూపిస్తున్నారు తెలంగాణకు చెందిన ఇద్దరు బాలికలు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన సురగాని ఈశ్వ, కొమ్మరవెల్లి లహరి ఇప్పుడు సెయిలింగ్ క్రీడలో అద్భుతాలు సృష్టిస్తూ, 2026 ఆసియా క్రీడల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే దిశగా దూసుకెళ్తున్నారు.ఆసియా గేమ్స్ కొరకు ఈ ఇద్దరు క్రీడాకారిణులు తమ మెంటర్, కోచ్ సుహైమ్ షేక్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుతం లహరి "స్కిప్పర్"గా, ఈశ్వ "క్రూ"గా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరూ ఈ ఏడాది జపాన్‌లోని నగోయాలో జరగనున్న ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే రాబోయే అంతర్జాతీయ సర్క్యూట్‌లలో తమ సత్తా చాటగలిగితే, ఆసియా క్రీడల బెర్త్ ఖరారవుతుంది. ఈసందర్భంగా యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టర్ సుహైమ్ షేక్ మాట్లాడుతూ.. "లహరి ఇప్పటికే ఎంతో అనుభవం సంపాదించింది, కానీ ఈశ్వ తక్కువ సమయంలోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. వీరిద్దరూ సెలెక్షన్ ట్రయల్స్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ఒలింపియన్ గణపతి కేలపాండ వీరికి మార్గనిర్దేశం చేయడం విశేషం"అని పేర్కొన్నారు.

సురగాని ఈశ్వ..యాదాద్రిభువనగిరి జిల్లా, మోటకొండూర్ మండల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల (బాలికలు) విద్యార్థిని సురగాని ఈశ్వ (14) కథ స్ఫూర్తిదాయకం. చిలుకూరు గ్రామానికి చెందిన ఈశ్వ 2017లో రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయింది. కుటుంబ భారం అంతా తల్లి మాధవిపై పడింది. రోజుకు కేవలం రూ. 300 కూలీ పని చేస్తూ, పిల్లల చదువు కోసం ఆమె వారిని గురుకుల పాఠశాలలో చేర్పించింది.2025 ఏప్రిల్‌లో ఈశ్వ జీవితం మలుపు తిరిగింది. యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల విద్యార్థులకు అందించిన సెయిలింగ్ శిక్షణలో ఈశ్వ ఎంపికైంది.

కొమ్మరవెల్లి లహరి..

సికింద్రాబాద్‌లోని ఉద్భవ్ స్కూల్‌లో చదువుతున్న 15 ఏళ్ల లహరి కథ కూడా అంతే ఆసక్తికరం. సిద్దిపేట జిల్లా నుంచి పొట్టకూటి కోసం హైదరాబాద్ వలస వచ్చిన కుటుంబం ఆమెది. అనారోగ్యంతో తండ్రి ఇంటికే పరిమితం కాగా, తల్లి కవిత కష్టపడి కుటుంబాన్ని పోషిస్తోంది.2022లో, తన 11వ ఏట లహరి సెయిలింగ్ వైపు అడుగులేసింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఆమెలోని ఏకాగ్రత, క్రమశిక్షణ ఆమెను విజేతగా నిలిపాయి.

కార్పొరేటర్‌గా పోటీకి సుధాకర్ గౌడ్, మాధవరెడ్డిలకు అవకాశం ఇవ్వాలి

-ఎమ్మెల్యేకు నాలుగు బస్తీల పెద్దలు విజ్ఞప్తి

అత్తాపూర్ ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మైలార్ దేవ్ పల్లి, కాటేదన్ డివిజనులకు సంబంధించిన కార్పొరేటర్ టికెట్ ను బీసీ నేత, సీనియర్ నాయకుడు సుధాకర్ గౌడ్‌కు కేటాయించి తమ బస్తీ నేతలకు ఈసారి ఒక్క అవకాశం కల్పించాలని పలువురు నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని నేతాజీ నగర్‌లో బుద్వేల్ రైల్వే స్టేషన్, వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్ నగర్, నేతాజీ నగర్ కు చెందిన నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీనియర్ నేత సుధాకర్ గౌడ్ ,కాని మాధవరెడ్డిలకు టికెట్ కేటాయించేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని ముక్తకంఠంతో సుమారు 150 మంది బస్తి పెద్దలు తీర్మాణించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తమ కాలనీల అభివృద్ధి కోసం ఈసారి కార్పొరేటర్ టికెట్ ను బీసీ రిజర్వేషన్ ప్రకారం సుధాకర్ గౌడ్, జనరల్ రిజర్వేషన్ ప్రకారం మాధవ రెడ్డిలకు కేటాయించాలని తీర్మానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 25 ఏళ్లుగా ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ ఆయన నాయకత్వంలో పని చేస్తున్నా నాయకులు సుధాకర్ గౌడ్,మాధవరెడ్డిలకు ఈసారి తప్పకుండా టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు.ఏ ఎన్నికలు వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మా కాలనీలు అండగా నిలుస్తున్నాయని ఈసారి ఎమ్మెల్యే ఆశీర్వదించి తమ బస్తి వారికే టికెట్ కేటాయించేలా కృషి చేయాలని కోరారు. సుధాకర్ గౌడ్, మాధవరెడ్డి లకు ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకొని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, కుమార్ యాదవ్,దత్తు,కరుణాకర్ గౌడ్,డా.కృష్ణ, డా.మురళి జైపాల్, గణేష్ గౌడ్,నార

డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

వెస్ట్ మారేడ్‌పల్లిలో రూ.10 లక్షల వ్యయంతో సివరేజ్ లైన్ పనులను నప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్,కార్పోరేటర్ దీపిక తదితరులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ మోండా డివిజన్ వెస్ట్ మారేడ్‌పల్లి కస్తూర్బాగాంధీ మహిళా కళాశాల ఎదురుగా ఉన్న లైన్‌లో 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం పనులను బుధవారం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్,మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలతో కలిసి పనులుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం వినోద్ కుమార్,ఏఈ శ్రవంతి, కాంగ్రెస్ నేతలు సంతోష్ యాదవ్,సి.వైష్ణవి యాదవ్, బద్రినాథ్ యాదవ్, నాగేశ్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, నందికంటి రవి, శేఖర్ ముదిరాజ్, బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

చైర్మన్ మెట్టు సాయికుమార్

తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం 2026 డైరీ ని ఆవిష్కరించిన చైర్మన్ మెట్టు సాయికుమార్.

మెహిదీపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా నిధులను విడుదల చేస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మాసబ్ ట్యాంక్ మత్స్యశాఖ కార్యాలయంలో చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆవిష్కరించి మాట్లాడారు...తెలంగాణ రాష్ట్రంలో 6,200 మత్స్యకార సంఘాలు, 4.50 లక్షల సభ్యులతో దేశంలోనే అత్యధిక సంఘాలు ఉన్న రాష్ట్రంగా మత్స్యశాఖ విరాజిల్లుతుందన్నారు. మత్స్యకారులకు దైనందిన కార్యక్రమాలలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులు మరియు వివిధ శాఖలను సమన్వయపరిచి సమస్యలను పరిష్కరించుటకై నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు కార్యక్రమంలో మత్స్యశాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ వి.శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య జనరల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, సంగం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గోరింకల నరసింహ, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కొప్పు పద్మ,బాలమణి, కృష్ణమూర్తి,అరుణ, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు,రాజమణి,నవనీతలు ఉన్నారు.

టిడిపి కార్యాలయ ఉద్యోగి మాణిక్యం మృతి విచారకరం

టీడీపీ కార్యాలయ ఉద్యోగి మాణిక్యం కుటుంబానికి ఆర్థిక సాయం అందచేస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నేతలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: టీడీపీ కార్యాలయంలో పనిచేస్తున్న మాణిక్యం అనారోగ్యంతో మృతి చెందటం విచారకరమని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్ అన్నారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మాణిక్యం కుటుంబ సభ్యులకు వారు ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అంటే దాదాపు 40 సంవత్సరాలకు పైగా టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో పనిచేస్తూ అందరి మన్ననలు పొందిన మాణిక్యం మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామన్నారు. టీడీపీ వ్యవస్థాపకులైన స్వర్గీయ ఎన్టీఆర్ వద్ద, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వద్ద అత్యంత నమ్మకస్తుడిగా పనిచేసిన మాణిక్యం కుటుంబాన్ని ఆదుకోవాలని ఇటీవల మరణించిన సాయిబాబా సంకల్పించారని, దురదృష్టవశాత్తూ నేడు సాయిబాబా కూడా మన మధ్య లేకపోవటంతో, మాణిక్యం కుటుంబానికి మా చేతుల మీదగా ఆర్థిక సాయం అందచేస్తున్నామని తెలిపారు. మాణిక్యం కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిల్ కురుమ, తడక వినోద్, కరణం కిరణ్, భాను ప్రకాష్, శ్యాంసుందర్, ఓ.వెంకటేష్‌చౌదరి, ఎం.రాజు, కే.పరశురాం, రాజేంద్ర ప్రసాద్, ఎస్.ప్రకాష్, నాగు నగేష్, ఏ.బి.ఆర్.మోహన్, శుక్రవేది, బి.రాజు పాల్గొన్నారు.

హక్కుల సాధనే బిసి రచయితల సమాఖ్య లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న జూలూరు గౌరీ శంకర్

సైఫాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: బీసీ హక్కుల సాధనే బీసీ రచయితల సమాఖ్య లక్ష్యమని తెలంగాణ సాహితన అకాడమీ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమీషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్ తెలిపారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ రచయితల సమాఖ్య పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సదర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ బీసీల ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం కోసం, బీసీల హక్కుల సాధన కోసం భావజాల వ్యాప్తి చేస్తూ గళమెత్తేందుకు, కలమెత్తేందుకు ఆవిర్భవించిందే బీసీ రచయితల సమాఖ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గాజోజు నాగభూషణం, అరసం రాష్ట్ర కార్యదర్శి రాపోలు సుదర్శన్ పాల్గొన్నారు.

యువ మహిళా న్యాయవాదిని హత్య చేయటం విచారకరం

తెలంగాణ అడ్వకేట్ జెఎసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: యువ మహిళా న్యాయవాది స్వప్నను హత్య చేయటం చాలా బాధాకరమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కవాడిగూడలో విలేఖరులతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల కోర్టులో యువ మహిళా న్యాయవాదిగా పనిచేస్తున్న స్వప్న మెడపై దారుణంగా నరికి చంపటం కిరాతకమైన చర్యఅని, దీనిని తెలంగాణ రాష్ట్ర న్యాయవాదులుగా ఖండిస్తున్నామన్నారు. స్వప్నను హత్య చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి, చట్టం ముందుంచాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా న్యాయవాద రక్షణకోసం ప్రత్యేక చట్టం కావాలని పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, న్యాయవాద రక్షణ చట్టాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

పేదలకు అండగా ఉంటా : మాజీ మంత్రి తలసాని

సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని దాసారం బస్తీ గుడిసె వాసులకు తాను అండగా ఉంటానని, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. బుధవారం గుడిసె వాసులపై కొందరు ప్రయివేట్ వ్యక్తులు దాడికి పాల్పడిన విషయం తెలుసుకున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. అనంతరం ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సార్ నగర్ సీఐ శ్రీనివాస్ రెడ్డికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గత 30 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న బస్తీ వాసులను అక్కడి నుంచి ఖాళీ చేయించి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. గుడిసె వాసులను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనలు గతంలోనూ చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.

బస్తీ వాసులతో మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

గుడిసె వాసుల జోలికి వెళ్లవద్దంటూ ఇటీవల కోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ పత్రాలను తలసాని శ్రీనివాస్ యాదవ్ సీఐకి అందజేశారు. కోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పీయూష్ గుప్తా, కూతురు నర్సింహ, బలరాం, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, హరిసింగ్, బాలరాజ్, జమీర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఛత్రినాక వరద నీటి సమస్య పరిష్కారానికి చర్యలు : జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : గత కొన్నేళ్లుగా ఛత్రినాక ప్రధాన రహదారిలో నెలకొంటున్న వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్‌యంసి చార్మినార్ జోన్, జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం జంగమ్మెట్, యాకుత్‌పురా సర్కిళ్ల పరిధిలోని రాజన్నబావి, లక్ష్మీనగర్, శివగంగా నగర్, ఛత్రినాక ప్రధాన చౌరస్తా, అచ్చయ్యనగర్, ఉప్పుగూడ ఆర్‌యుబి బ్రిడ్జి రోడ్డు తదితర ప్రాంతాల్లో గౌలిపురా కార్పొరేటర్ అలే భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, వివిధ పార్టీల నేతలు, ఆయా బస్తీల పెద్దలు, పలువురు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో కురిసే భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలైన రాజన్నబావి నుండి శివాజీనగర్, శివగంగా నగర్, ఛత్రినాక కూడలి, అచ్చయ్యనగర్, హనుమాన్‌నగర్, అంబికానగర్, పటేల్‌నగర్, లలితబాగ్ రైల్వే బ్రిడ్జి వరకు గల బస్తీలలో వరద నీటి సమస్య గత కొన్నేళ్లుగా కొనసాగుతుందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరద నీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. వర్షపు నీరు రోడ్లపై నిలువకుండా

వరద నీటి కాలువపై కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, స్థానిక నేతలతో చర్చిస్తున్న జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి

డ్రైనేజీ లైన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రణాళికను ఆమోదం కొరకు జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కౌన్సిల్‌కు పంపామన్నారు. వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకే ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్న మన్నారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ పర్యటనలో చార్మినార్ జోన్ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ ఇందిరా, ప్రాజెక్ట్స్ విభాగం ఎస్ఈ గోపాల్, టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ మహమ్మద్ అబ్దుల్ మాజీద్, ఎస్‌బ్ల్యూఎం డీఈ రంజిత్ రెడ్డి, డీఈలు, ఏఈలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

1వ వార్డు న్యూ సిటీ కాలనీలో వెంకటేశ్వర స్వామి రథయాత్రను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డు న్యూ సిటీ కాలనీలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 24వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి రథయాత్ర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.మంగళ వాయిద్యాయలతో గరుడ సేవతో ఆధ్యాత్మికత వాతావరణంలో భక్తుల నీరజనాలు అందుకుంటున్న ఈ రథయాత్ర కొనసాగింది. ఈ వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, మాజీ బోర్డు మెంబర్ జంపన విద్యావతి, రథం దాత సుమంత్ రెడ్డి దంపతులు, బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి, సిఐ తిరుపతి రాజు, ఎస్ఐలు శివశంకర్, నందిత, తాడ్‌బంద్ హన్‌మాన్ టెంపుల్ ఈఓ నరేందర్, ఆలయ ప్రధాన అర్చకులు పవన్ స్వామి, ఆలయ అధ్యక్షులు నారాయణ,ఉపాధ్యక్షులు రాంమోహన్ రావ్,కార్యదర్శి యాదయ్య,అత్మానందరెడ్డి, కోశాధికారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

కేశవగిరిపై చెన్నకేశవునికి రథం సిద్ధం

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : పాతబస్తీ చాంద్రాయణగుట్ట కేశవగిరిపై వెలసిన స్వయంభుః శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానానికి సుధీర్ఘ కాలం తరువాత స్వామివార్ల గ్రామోత్సవానికి రథం సిద్ధమైయ్యింది. గతంలో ఉన్న ఆలయ రథం జీర్ణావస్థకు చేరుకుంది. ఇక ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలలో స్వామి వార్లను నూతన రథంపై ఊరేగింపు నిర్వహించనున్నారు. దాత, చాంద్రాయణగుట్ట నివాసి, కేంద్ర రక్షణ రంగం సంస్థ డీఆర్‌డీఓలో విశ్రాంత స్టోర్ ఆఫీసర్‌గా పని చేసిన కేశవగిరి రాములు ముదిరాజ్ సుమారు రెండు లక్షల 50వేల రూపాయలు వెచ్చించి ఇనుముతో వికారాబాద్‌లో దీనిని తయ్యారు చేయించారు. బుధవారం రాత్రి ఆలయానికి చేరుకుంది. గురువారం ప్రత్యేక పూజల నడుమ దాత రాములు ముదిరాజ్ ఆలయానికి అప్పగించారు.

వార్షిక బ్రహ్మోత్సవాల కమిటీ...

కేశవగిరిపై ఈనెల 8వ తేదీ నుండి స్వామివార్ల బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు దేవాదాయశాఖ అధికారులు కొత్త కమిటీని నియమించారు. ఎ.మహేష్ గౌడ్, ఎ.శ్రీధర్, కె.శైలేష్, బి.వందన, ఆర్.విజయలక్ష్మిలతో కమిటీని ఏర్పాటు చేశారు. గత నెల 20వ తేదీన ఆలయ పాలక మండలి పదవీ కాలం ముగిసింది. దీంతో ఉత్సవాల నిర్వాహణా బాధ్యతలను కొత్త కమిటీకి అప్పగించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కోట నీలిమ

,కళాసీగూడాలో పర్యటించిన కోట నీలిమ.

బేగంపేట ఫిభ్రవరి 4,ప్రభాతవార్త

రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సనత్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జి కోట నీలిమ అన్నారు.బుధవారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని కళాసీగూడాలో కాంగ్రెస్ నాయకులు త్రికాల మనోజ్‌కుమార్‌తో కల్సి స్థానికంగా పర్యటించి ప్రజలను అడిగి సమస్యలు తెల్సుకున్నారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరుపై స్థానికులను అడిగి తెల్సుకున్నారు.మనోజ్ ఆధ్వర్యంలో కొత్తగా రేషన్ కార్డులను పొందిన లబ్దిదారులను కల్సి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రికాల మనోజ్‌కుమార్,గంటా సుధీర్, సురేష్,ఉషా, శీలంజయ,అఖిల్, ఈశ్వర్,సదా,రాము,సాదిక్ ,సునీల్,హేమంత్,శ్రీకాంత్ చారి, పాండు,శివలాల్ ,కృష్ణ,మహేష్,నాగరాజ్,రమేష్,కృప,నాని పాల్గొన్నారు.

ఓరి.. బ్రతుకు జీవుడా!

పాత్రకూటి కోసం పని చేయొచ్చు.. కానీ ప్రాణాలనే పణంగా పెట్టి పనిచేయడమేంటి?... ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా, గాలిలోనే ప్రాణాలు పోతాయి. బుధవారం సికింద్రాబాద్ బాలమ్‌రాయ్ వద్ద జాతీయ రహదారిపై విద్యుత్ వైర్లను సరిచేస్తున్న కార్మికులు.. ధృశ్యం చూసారుగా మరలా గుర్తుంచుకోండి. అయ్యబాబోయ్.. ఏంటి ఆ పనులు. ఏదైనా కట్టుతోవచ్చు కదా అంటూ సూచనలు చేశారు. ఇప్పటికైనా రక్షణ చర్యలు తీసుకుని పనిచేస్తే బాగుంటుంది.

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే

హబీబా ఫాతిమానగర్ ఫంక్షన్ హాల్‌లో షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్.

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త : ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందుతున్నాయని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ అన్నారు. బుధవారం రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని హబీఫాతిమానగర్ ఫంక్షన్ హాల్లో 48 మందికి కళ్యాణ లక్ష్మి, 85 మందికి షాదీముబారక్, రూ.ఒక కోటి 38 లక్షల విలువైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలలోని ఆడ బిడ్డల వివాహానికి భరోసా ఇచ్చే గొప్ప పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అన్నారు. ఆర్థిక పరిస్థితుల్లో సంబంధం లేకుండా ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ తాహశీల్దార్ ప్రేమ్‌కుమార్, డిప్యూటీ తాహశీల్దార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి: కార్పొరేటర్

అభివృద్ధివనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించటంతో పాటు వేగవంతంగా పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి సూచించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పలుకాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శంకర్‌నగర్, సత్య ఎన్‌క్లేవ్,ఫ్రెండ్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ జరుగుతున్న డ్రైనేజీ,సీసీరోడ్లు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. చందానగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల అమలులో ఏలాంటి ఆటంకాలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పని లోనూ ఖచ్చితమైన నాణ్యతను పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. నాణ్యత పాటించని,పనుల్లో నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని కోరారు. స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

భోజగుట్ట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి : శ్రీనివాస్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త : భోజగుట్టలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. భోజగుట్ట డబల్ బెడ్ రూమ్ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజగుట్ట డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ నాంపల్లి నియోజకవర్గ మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం భోజగుట్టలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన అనంతరం మాట్లాడారు... బోజగుట్ట ప్రాంతంలో అనేకమంది నిరుపేద కుటుంబాలు తమ జీవనం కోసం గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ల పేరుతో గుడిసెలను తొలగించిందని, దీంతో అనేక కుటుంబాలు వీధిన పడ్డాయి అన్నారు. ప్రభుత్వ అధికారులు కాకి లెక్కలు, కుంటి చాకులు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు తప్పా బొజగుట్టలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మాత్రం పూర్తి చేయడం లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. శివాజీ నగర్, శ్రీరామ్ నగర్, వివేకానంద నగర్‌లలో నివాసం

భోజగుట్ట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలిస్తున్న సిపిఎం నేతలు.

ఉంటున్నటువంటి ప్రతి కుటుంబానికి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు మాత్రం 525 పట్టాలను జారీ చేసి చేతులు దులుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. భోజగుట్టలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు వెంకటస్వామి, రాములు, కళ్యాణ్, శ్రీరాములు, బాలు, మాణిక్యం, శంకర్‌లు ఉన్నారు.

రూ. 1.82 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్‌లో దాదాపు రూ. 1.82కోట్ల విలువైన పనులను బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులు నవీన్‌యాదవ్ ప్రారంభోత్సవం చేశారు. డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీ పరిధిలో ఉన్న జయప్రకాష్ నగర్‌లో రూ. 28 లక్షలతో సీసీ రోడ్లు, అంబేద్కర్ నగర్‌లో రూ. 38 లక్షలతో సీసీ రోడ్లు, బిగ్‌బజార్ వ్యాల్యూ మార్ట్ దగ్గర రూ. 30లక్షలతో సీసీ రోడ్లు, న్యూసైన్స్ కాలనీలో ఉద్యానవనానికి రూ. 38 లక్షలతో పునరుద్ధరణ పనులు, అంబేద్కర్ నగర్‌లో రూ. 48 లక్షలతో బస్తీ దవాఖానా, సామాజిక భవనం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవనే తమ రాజకీయ లక్ష్యమని, నియోజకవర్గంలోని ప్రతి కాలనీకి మౌళిక వసతులు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. సీసీ రోడ్లు, పార్కుల పునరుద్ధరణ, బస్తీ దవాఖానాల ఏర్పాటు, సామాజిక భవనాల నిర్మాణం ద్వారా స్థానికుల నిత్య సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఇవన్నీ ప్రజలకు నిత్య జీవితంలో ప్రత్యక్షంగా ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలన్నారు. రూ. 1.

82 కోట్ల వ్యయంతో ప్రారంభించిన ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. శ్రీనగర్‌కాలనీ, ఎల్లారెడ్డిగూడ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాము నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీతాశ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. స్థానికుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి రోజు తాను డివిజన్‌లో అందుబాటులో ఉంటానని, అన్ని ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు వనం శ్రీనివాస్‌యాదవ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో సీనియర్ సిటీజన్స్ ఆదర్శప్రాయం : ఎమ్మెల్యే తలసాని

సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: తమ వయసును లెక్కచేయకుండా సమాజానికి సేవ చే యాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సీనియర్ సిటీజన్స్ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సనత్‌నగర్ డివిజన్ పరిధిలోని మోడల్ కాలనీలో గల సంస్కృతి హాల్‌లో, సాయి అధ్యక్ష తన నిర్వహించ

సమస్యలు లేకుండా చూస్తా : కార్పొరేటర్

సీసీ రోడ్ల శంకుస్థాపనలో కార్పొరేటర్.

హయత్ నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : కాలనీల అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు మౌళిక వసతులు కల్పించి సమస్యలు లేకుండా చేస్తున్నామని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. 40 లక్షల రూపాయల వ్యయంతో డివిజన్ పరిధి శివశక్తి నగర్, సూర్యతేజ కాలనీలలో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్లకు ఆయన బుధవారం కాలనీ ప్రతి నిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అంతర్గత రహదారులు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను పరిష్కరించడంలో భాగంగా సీసీ రోడ్లను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రోడ్ల నాణ్యతలో రాజీ లేకుండా పనిచేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. కార్పొరేటర్ గా పదవీ కాలం త్వరలోనే ముగియనుందని పదవులు ఉన్నా లేకున్నా ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటా నన్నారు. కార్యక్రమంలో కాలనీల ప్రతినిధులు నరేందర్, స్వామి, వెంకట్ రెడ్డి, సత్తయ్య, శ్యామ్, శ్రీకాంత్, ఆంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

మగ్దూం పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి : శేఖర్ రెడ్డి

హయత్ నగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

హయత్ నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : స్వాతంత్ర సమరయోధుడు, మహాకవి, కార్మిక నాయకుడు మగ్దూం మొహియుద్దీన్ 118వ జయంతి వేడుకలను సిపిఐ హయత్ నగర్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి మగ్దూం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. మగ్దూం మొహియుద్దీన్ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, జైలు జీవితాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమాన్ని నడిపారని గుర్తుచేశారు. కార్మిక నాయకుడిగా, శాసనమండలి ప్రతిపక్ష నేతగా, ఏఐటీయూసీ నేతగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయ మన్నారు. నేటి తరం ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీదేవి, సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నే సుజాత, నాయకులు కొప్పుల సరిత, మమత, యమున, గిరి, స్వప్న, రేణుక, విజయ పాల్గొన్నారు.

సిద్ధి వినాయక కాలనీ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్

సి.సి.రోడ్డు నిర్మాణపు పనులకు శంఖుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

వనస్థలిపురం ఫిబ్రవరి4,ప్రభాతవార్త

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సిద్ధి వినాయక హిల్స్ కాలనీలో 19.00 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరే టర్ మొద్దు లచ్చి రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు 19.00 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అట్టి రోడ్లు పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని మరియు దశలవారీగా కాలనీలోని ప్రతి అభివృద్ధి మరియు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుబ్బారావు యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ గీతారాణి, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, కోశాధికారి సుధాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, రామిరెడ్డి, సలహాదారులు కైలాస వతి, భాస్కర్, బ్రహ్మయ్య, కార్యవర్గ సభ్యులు సంపత్ కుమార్, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్,భారతి మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్ నాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

నాచారం డివిజన్ అభివృద్ధికి 10 ఏళ్లుగా కృషి చేశా

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నాచారం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : నిరంతరం ప్రపజా సేవలో ఉండే వారినే ప్రజలు గుర్తిస్తారని ఎమ్మెల్యే బీఎల్ఆర్ పేర్కొన్నారు. నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేకర్ పదవి కాలం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మల్లాపూర్‌లోని విఎన్ఆర్ గార్డెన్‌లో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.నాచారం డివిజన్ కార్పొరేటర్‌గా గత పది సంవత్సరాలుగా డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. ఈ అభినందన ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ గంధం జోష్నా నాగేశ్వరరావు, కొత్త రామారావుతో పాటు నియోజకవర్గంలోని పది డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అదేవిధంగా నాచారం డివిజన్‌కు చెందిన సుమారు 3000 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు.

దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకే 11 ఇళ్ల స్వాధీనం

-కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం ఈఓ లావణ్య



వివరాలు వెల్లడిస్తున్న దేవస్థానం ఈఓ లావణ్య

సైదాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకే పూర్తి చట్టబద్ధంగా సర్వే నెం. 110లోని 11 ఇళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం కార్యనిర్వాహణాధికారి ఎన్.లావణ్య తెలిపారు. 2009లో భాన్సూరివాల కృష్ణ మందిరాన్ని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానానికి దత్తత దేవాలయంగా కేటాయించడం జరిగిందన్నారు. సైదాబాద్ గ్రామంలోని సర్వే నెం.110లో 2.34 ఎకరాల ఈనాం భూమి భాన్సూరివాల కృష్ణ మందిరానికి ఉందని రిజిస్టర్ ఎంట్రీలు సెక్షన్ 43, సెక్షన్ 38లో స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న ఇళ్ల యజమానులకు చట్టవిరుద్ధంగా జారీ చేసిన ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికేట్‌ను 2013లో హైద్రాబాద్ ఆర్డీఓ రద్దు చేసి దేవాలయానికి అనుకూలంగా ఓఆర్‌సి ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదనంతరం ట్రిబ్యునల్‌లో 21 కేసులు దాఖలు కాగా 10 కేసులలో 2020లో దేవస్థానానికి అనుకూలంగా తీర్పు రాగా, దానిపై సదరు ఇళ్ల యజమానులు హైకోర్టులో సిఎంఏ దాఖలు చేయడం జరిగిందన్నారు. వీరిలో 9 ఇళ్ల యజమానులను కేసు తుది ఉత్తర్వులు వచ్చే వరకు దేవస్థానానికి ప్రతి నెల రూ.3,500 చెల్లించాలని న్యాయస్థానం మధ్యంత ఉత్తర్వులు జారీ చేయడంతో వారు 2021 సంవత్సరం నుండి ప్రతి నెల దేవస్థానానికి డబ్బులు చెల్లించి రశీదులు తీసుకుంటున్నట్లు ఈఓ తెలిపారు. ఒక సిఎంఏలో మాత్రం ఎలాంటి ఉత్తర్వులు లేకపోవడంతో గతంలోనే ఆ ఇంటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన 11 కేసుల్లో సమగ్ర విచారణ అనంతరం గత ఏడాది అక్టోబరు 31వ తేదీన ట్రిబ్యునల్ దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇస్తూ, తీర్పు తేదీ నుండి మూడు నెలల కాలంలో ఇళ్లను ఖాళీ చేసి దేవస్థానానికి స్వాధీనం చేయాలని ఇంటి యజమానులను ఆదేశించడం జరిగిందని ఈఓ పేర్కొన్నారు. ట్రిబ్యునల్ నిర్దేశించిన కాలపరిమితి ముగిసిన తర్వాత ఫిబ్రవరి 2వ తేదీన చట్టబద్ధంగా 11 ఇళ్లను ఖాళీ చేయించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇళ్లను స్వాధీనం చేసుకోవడంలో ఎలాంటి దురుద్దేశం, రాజకీయ ప్రోద్బలం, వత్తిళ్లు లేవని, ట్రిబ్యునల్ ఉత్తర్వులను అమలు చేయడంలో తమ బాధ్యతను నిర్వర్తించడం జరిగిందని ఈఓ లావణ్య తెలిపారు.

ఉప్పల్‌లో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు : రజిత పరమేశ్వర్‌రెడ్డి

కాలనీ సంఘం నేతలకు నిధుల మంజూరు పత్రాలు అందజేస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లోని న్యూ భరత్ నగర్, సౌత్ స్వరూప్‌నగర్ కాలనీలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. డివిజన్ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. డివిజన్‌లోని కాలనీలలో సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసిలోనే ఉప్పల్ డివిజన్‌గా ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్టుగా చెప్పారు. న్యూ భరత్‌నగర్‌లో రూ.80 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, రూ.68 లక్షలతో బాక్స్ బ్రెయిన్ నిర్మాణం, సౌత్ స్వరూప్ నగర్‌లో రూ.43 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ భరత్ నగర్ కాలనీ అధ్యక్షుడు జాజుల నాగేశ్వర్‌గౌడ్, కప్పరి ఎల్లేశ్ కుమార్, సల్ల ప్రభాకర్ రెడ్డి, పూస మల్లేష్, అన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి, గంధం సంపత్ గౌడ్, పంగ నర్సింహ రెడ్డి, ఉప్పల జగన్ చలపతి రావు, మోహన్, నారి యల్లయ్య, దోమకొండ నర్సింహులు, మిష్టి లాల్, గొండ్ ప్రభాకర్, బాల చారి నర్సింహ చారి, కృష్ణ రెడ్డి, శ్రావణ్ కుమార్, సౌత్ స్వరూప్ నగర్ కాలనీ నేతలు గజ్జల వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, ప్రతాపరెడ్డి, బసిరెడ్డి, భాషా, రామచందర్, బర్ల కృష్ణ, జగన్నాదజ్ పటేల్, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి, నారాయణ రావు,నరేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

ముందుగా గుర్తిస్తే కాన్సర్ మరణశాసనం కాదు

-ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మలక్ పేట కేర్ హాస్పిటల్స్‌లో అవగాహన కార్యక్రమం

మలక్ పేట్ కేర్ ఆస్పత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కరపత్రన్ని ఆవిష్కరిస్తున్న ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి, డిఐ శ్రీనివాస్, వైద్యులు సుబుర్ షహిరోస్ తదితరులు

మలక్ పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మలక్ పేట కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చాదర్‌ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురహరి, డీఐ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీనియర్ ఆంకాలజిస్టులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది మరియు రోగుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు సుబుర్ షహిరోస్ లు మాట్లాడుతూ, భారతదేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, దాదాపు 70 శాతం మంది రోగులు వ్యాధి ముదిరిన దశలోనే ఆసుపత్రులకు వస్తున్నారని తెలిపారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నియంత్రించవచ్చని, సమయానికి చికిత్స తీసుకుంటే సాధారణ జీవితం గడపవచ్చని వివరించారు. చిన్న లక్షణాలను కూడా నిరక్ష్య చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.నేటి ఆధునిక చికిత్సలతో అనేక క్యాన్సర్లను సమర్థంగా నియంత్రించవచ్చు," అని తెలిపారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14, 2026 వరకు ఉచిత క్యాన్సర్ డాక్టర్ కన్సల్టేషన్ అందిస్తున్నట్లు కేర్ హాస్పిటల్స్ ప్రకటించింది. లక్షణాలు ఉన్నవారు లేదా ప్రమాదంలో ఉన్నవారు ఆలస్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.కేర్ హాస్పిటల్స్‌లో శస్త్రచికిత్సలు, కీమోథెరపీ, రేడియేషన్, టార్గెటెడ్ మరియు ఇమ్యునో థెరపీలు ఒకేచోట అందుబాటులో ఉండగా, ప్రతి రోగికి ప్రత్యేక చికిత్స ప్రణాళికను వైద్య నిపుణుల బృందం రూపొందిస్తోందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.క్యాన్సర్‌కు చికిత్స ఉందని, ముందస్తు గుర్తింపే ప్రాణ రక్షణ అని పేర్కొన్నారు.అదేవిదంగా డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్, ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి లు మాట్లాడుతూ క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత అవసరమని, ముందస్తు స్క్రీనింగ్ ప్రాణాలను కాపాడుతుందని చెప్పారు. ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగిస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న కేర్ హాస్పిటల్స్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని అన్నారు.

మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మూడుచింతలపల్లి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్ , సుధీర్ రెడ్డి హరివర్ధన్ రెడ్డి , ప్రభాకర్ గౌడ్, తోటకూర అజయ్ యాదవ్

బోడుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభావతవార్త ; సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి పునాదిగా నిలుస్తాయని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల శ్రీకారోత్సవంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన ,చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ తో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వంగా రెండు సంవత్సరాల వ్యవధిలో అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. అలాగే మున్సిపాలిటీల్లో కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఘన విజయం అందించాలని ఆయన కోరారు. ప్రజల ఆశీర్వాదాలతో మేడ్చల్ నియోజకవర్గంలోని మూడుచింతలపల్లి, అలియా బాద్,ఎల్లంపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ లు మాజీ మేయర్లు తోటకూర అజయ యాదవ్, అమర్ సింగ్, మాజీ కార్పొరేటర్లు పోగుల నరసింహారెడ్డి, సీసా వెంకటేష్ గౌడ్ ,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, పిర్జాదిగూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి,ఘట్కేసర్ అధ్యక్షుడు కర్రె రాజేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చిలుమల జగదీశ్వర్ రెడ్డి, పప్పుల అంజిరెడ్డి,బండారి రవీందర్ ,బొడిగె కృష్ణ గౌడ్, బ్రహ్మన్న గౌడ్, పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం : తీగల కృష్ణారెడ్డి

ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులతో నిర్వహించిన క్యాన్సర్ రిబ్బన్ కార్యక్రమం నిర్వహిస్తున్న తీగల కృష్ణారెడ్డి, తీగల హరినాథ్‌రెడ్డి, తీగల అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ తీగల అనితారెడ్డి: చిత్రంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సిఇఓ కృష్ణయ్య తదితరులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ మాజీ మేయర్, టికెఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా బుధవారం మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో టికెఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో రికార్డు స్థాయిలో పది వేల మంది విద్యార్థులతో క్యాన్సర్ రిబ్బన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో మలేషియాలో ఎనిమిది వేల మందితో ఇదే కార్యక్రమం జరిగి గిన్నిస్ బుక్ రికార్డులో ఎక్కగా దానిని అధిగమిస్తూ హైదరాబాద్‌లోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన కార్యక్రమం ప్రపంచ రికార్డు అయ్యింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులతో పాటు పలువురి పేర్లు వరల్డ్ బుక్ ఆఫ్ లండన్‌లో నమోదు చేశారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సిఇఓ కె.కృష్ణయ్యతో కలిసి క్యాన్సర్ రిబ్బన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో క్యాన్సర్ కోరలు చాస్తున్నదనీ ఈ మహమ్మారి బారిన పడుతున్న బాధితులు క్రమంగా పెరుగుతుండడం ఆందోళనకర విషయమని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించుకొని తగిన జాగ్రత్తలతో పాటు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటే దాని బారినపడకుండా కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా తమ విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సిఇఓ కృష్ణయ్య మాట్లాడుతూ క్యాన్సర్ గురించి వివరించి దాని పట్ల అవగాహన కార్యక్రమాలకు సహకరిస్తున్న టికెఆర్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ డాక్టర్ తీగల అనితారెడ్డి, టాస్క్ సిఇఓ శ్రీకాంత్ సింహ, సిఎల్ఎఫ్ఓ అల్వాల్ నారాయణ, వరల్డ్ బుక్ ఆఫ్ లండన్ డాక్టర్ ఇలాయాజర్, ఆంకాలజిస్టు రాకేష్ పిన్నింటిలతో పాటు టికెఆర్ కాలేజీలకు చెందిన ప్రిన్సిపాళ్లు, హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా 5కె వాకథాన్

5కె వాకథాన్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ కరుణాకర్ రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఎల్‌బినగర్‌లోని గ్లెనిగల్స్ అవేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 5కె వాకథాన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ బింధు రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించు కోవడం ద్వారా తొలిదశలోనే క్యాన్సర్‌ను గుర్తించవచ్చన్నారు. సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పరిగల హేమంత్ మాట్లాడుతూ కొన్ని రకాల క్యాన్సర్‌లను శస్త్ర చికిత్స ద్వారా నయం చేయవచ్చన్నారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలిని పాటించడం వల్ల దాదాపు 40 నుండి 50 శాతం క్యాన్సర్‌లను నివారించవచ్చన్నారు. క్లస్టర్ సిఈఓ భరత్‌కాంత్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో మొదటిసారిగా తమ హాస్పిటల్‌లో 3డి మమ్మోగ్రామ్‌ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్ఓసీ పంపిణీ

లబ్ధిదారుడికి ఎల్ఓసీని అందజేస్తున్న పరమేశ్వర్ రెడ్డి

నాచారం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : మల్లాపూర్ డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.5 లక్షల ఎల్ఓసీని లబ్ధిదారునికి బుధవారం అందజేశారు. ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జి. రాము కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.2,50,000/ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయం సకాలంలో అందేలా చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సద్గుణ, మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, నర్సింహా, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

12న మైసమ్మ దేవాలయంలో నింబవృక్ష కల్యాణోత్సవం

ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న బిఆర్ఎస్ నేత అన్య బాలకృష్ణ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ఉప్పల్ న్యూ భరత్ నగర్ కాలనీలో ఈనెల 12వ తేదిన బిఆర్ఎస్ సీనియర్ నేత అన్య బాలకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళ్యాణోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ న్యూ భరత్‌నగర్ కాలనీ మైసమ్మ దేవాలయంలో ఈనెల 12న అశ్వస్త నింబవృక్ష కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు మేడిపల్లి నవీన్ చారి ,రోశయ్య, మధు పాల్గొన్నారు.

కళ్యాణపురిలో సివరేజీ పైప్‌లైన్ పనులు : బన్నాల గీత

కళ్యాణపురిలో సివరేజి పైప్‌లైన్ పనులకు శంఖుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ కళ్యాణపురిలో నూతనంగా చేపడుతున్న సివరేజీ పైప్‌లైన్ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాలనీ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు ఎన్నో రోజుల నుండి పాత సివరేజీ